శ్రీరస్తు దేవదాయధర్మదాయశాఖ శుభమస్తు చల్లపల్లి ఎస్టేట్ దేవాలయములు అవిఘ్నమస్తు

స్వయంభువు దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందినది

# శ్రీ దుర్గానాగేశ్వరస్వామి వారి దేవస్థానం

## పెదకళ్ళేపల్లి

మోపిదేవి మండలం,
కృష్ణాజిల్లా

ఫోన్ : 08671-275230



ది. 04-03-2019 సోమవారం
రాత్రి 7 గంటలకు
"జగజ్యోతి"
రాత్రి 2 గంటలకు
"శ్రీ స్వామి వారి కళ్యాణము"

ది. 05-03-2019 మంగళవారం
రాత్రి 8 గంటలకు
శ్రీ స్వామి వారి
రథోత్సవము

మహాశివరాత్రి సందర్భంగా ది. 01-03-2019 నుండి ది.09-03-2019 వరకు

## శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవములు

# శ్రీ దుర్గా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి వారు



శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్లో॥ వన్దారు జనమన్దారం - భక్తనామ పవిర్గధం।
అపన్నార్తి ప్రశయనం - దుర్గా నాగేశ్వరం భజే॥



## భక్త మహాశయులరా !

స్వస్తిశ్రీచాంద్రమానేన శ్రీవిళంబి నామ సంవత్సర మాఘ బహుళ దశమి శుక్రవారం అనగా
ది. 01-03-2019 నుండి ఫాల్గుణ శుద్ధ చవితి శనివారం అనగా ది. 09-03-2019 వరకు
పెదకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీమదఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులైన
**శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి వారి వార్షిక "దివ్యలీలాకళ్యాణ మహోత్సవములు"**
అత్యంత వైభవముగా జరుగును. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక ఉత్సవములు మరియు ఆగమాదిక్రతువులు,
సంగీత, నాటక, భజన, పురాణ కార్యక్రమములు జరుగును. కావున భక్తులు బంధుమిత్ర
సపరివారముగా విచ్చేసి శ్రీ స్వామి వారిని, శ్రీఅమ్మవార్లను దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించి
శ్రీ స్వామి వారి కృపకు అనుగ్రహపాత్రులై తరించగోరుచున్నాము.

శ్రీ స్వామివారి సేవలో...

**అనువంశిక ధర్మకర్తలు**
(చల్లపల్లి రాజా వారి వంశీయులు)

**ఎమ్.శారదాకుమారి**
సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారిణి
మరియు
అర్చక, ఆలయ సిబ్బంది

# శ్రీ కదళీపుర క్షేత్ర మహత్యము

పెదకళ్ళేపల్లి గ్రామము కృష్ణాజిల్లా, మోపిదేవి మండలంలో కృష్ణానదీ తీరానగల పవిత్ర శైవపుణ్యక్షేత్రాలలో నొకటి. క్షేత్రమునకు రంభాపురమనియు, నాగేశ్వర క్షేత్రమగుటచే కర్కోటక క్షేత్రమనియు కూడా పేర్లు కలవు. ఈ క్షేత్రమందు కశ్యప ప్రజాపతి పుత్రులగు కర్కోటక, వాసుకి, తక్షక మొదలగు అష్టఫణిరాజులు తమ తల్లి శాపవిముక్తికై శిలా వేదిక నిర్మించి, ఆచ్ఛాదనగా కదళీ తరువులు బారులుగా గొల్పి దీనికి ఈశాన్య భాగమున నొక సరోవరము త్రవ్వి ఆ జలముచే శివుని అభిషేకించి పూజింపగా స్వామి ప్రత్యక్షమయ్యెను. అంత వారు కంగారుగా "కదళీ కదళీ" అను కేకలు వేసిరి. నేను ఉద్భవించు సమయమున మీరు వేసిన ఈ కదళీ కదళీ అను కేకలతో ఈ క్షేత్రము "కదళీపురము' గా ప్రసిద్ధిచెందును. అని చెప్పి స్వామి అంతర్ధానమయ్యెను. ఆనాటి నుండి కాలక్రమేణ యీ క్షేత్రము "కళ్ళేపల్లి" గా నామాంతరము చెందినది. ఈ క్షేత్ర మహత్యము అగస్త్య మహర్షి శ్రీరామచంద్రునకు చెప్పినట్లు పద్మ పురాణమందు గలదు. దీనిని దక్షిణ కాశీగా కూడా పిలుస్తారు. అక్కడ విశ్వేశ్వరుని వలె నిటక్షేత్రస్తుడు నాగేశ్వర స్వామి అక్కడ క్షేత్ర పాలకుడు బిందు మాధవుడైన ఇక్కడ క్షేత్రపాలకుడు శ్రీ వేణుగోపాలస్వామి మరియు క్షేత్రజ్ఞుడు కాల భైరవ స్వామి. ఇది కదళీ వనం. అది నందన వనం. అక్కడ గల సరస్సు "మణికర్ణికాకుండము" ఇక్కడి తటాకము నాగ సరోవరము. అందువలన యీ క్షేత్రాన్ని దక్షిణ కాశీగా పిలుస్తారు.

ఈ ఆలయ ప్రాంగణమునందు శ్రీ పార్వతీ,శ్రీ దుర్గా,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర,శ్రీ కాలభైరవ, నవగ్రహ ఆలయములు కలవు. సింహవాహనముపై ఉన్న పంచముఖ గణపతి ఈ ఆలయమునందు ఉండుట మరొక విశేషము. ఆలయం ముందు భాగమందు అయిదు అంతస్తుల రాజగోపురము కలదు. ఆలయం లోపల 16 స్థంభములు కల్గిన శ్రీ స్వామివారి కళ్యాణ మండపము, యాగశాల, వాహనశాల కలవు. యాత్రికుల సౌకర్యార్థం శ్రీకనకదుర్గా కళ్యాన మండపము నిర్మింపబడినది. త్రాగునీటి సౌకర్యము, విద్యుత్ సౌకర్యములు కలవు. యాత్రికులు ముందుగా ఈ ఆలయంలోని "సత్యస్థంబము" ను చారిత్రక శిలాస్థంబమును దర్శించి ఆ తర్వాతనే శ్రీ స్వామివార్లను దర్శించుట యిక్కడి ఆచారము.

శాసనములు ఆధారముగా క్రీ॥శ॥ 1292లో ఈ ఆలయం సోమశివాచార్యులచే నిర్మింపబడి. క్రీ॥శ॥ 1782లో చల్లపల్లి ప్రభువులైన శ్రీరాజా యార్లగడ్డ కోదండరామన్న ప్రభువుచే ప్రాకారాదులు కట్టబడినట్టు తెలియజేయుచున్నది. నేటికి ఈ ఆలయమునకు చల్లపల్లి ప్రభువులే ధర్మకర్తలుగా ఉన్నారు. మహాశివరాత్రికి శ్రీస్వామివారి కళ్యాణ మహోత్సవము జరుపబడును. ఈ మహాశివరాత్రి పుణ్య దినములలో భక్తులు శ్రీ స్వామివారిని, శ్రీ అమ్మవార్లను దర్శించి శ్రీ దుర్గాపార్వతి సమేత నాగేశ్వర స్వామి వారి కరుణా కటాక్ష వీక్షణములకు పాత్రులు కాగలరు.

**కదళీపురవాసాయ - కైలాసాగ్రనివాసినే**

**పార్వతీ ప్రాణనాధాయ - నాగేశ్వరాయ మంగళం**

# శ్రీ స్వామివారి

# కళ్యాణ ఉత్సవ వైదిక కార్యక్రమములు



**ది. 01-03-2019 మాఘ బహుళ దశమి శుక్రవారం ఉదయం 10 గంటలకు**

## "శ్రీ స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట"

**నూతన పట్టు వస్త్రములు సమర్పించుట, తీర్థప్రసాద వినియోగము**

| | | |
|---|---|---|
| రాత్రి 6-00 గంటలకు | : | యాగశాల ప్రవేశము, విఘ్నేశ్వర పూజ, అంకురార్పణ, రక్షాబంధన, దీక్షావస్త్రధారణ, నవగ్రహ మండప ఆరాధన, వాస్తుహోమము, ధ్వజారోహణ, నంది ముద్దలు, బలిహరణ. |
| రాత్రి 10-00 గంటలకు | : | రాజాధిరాజముపై "గ్రామోత్సవం" |

**ది. 02-03-2019 మాఘ బహుళ ఏకాదశి శనివారం**

| | | |
|---|---|---|
| ఉదయం 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 9 గంటలకు | : | శ్రీ స్వామి వారు రాజాధిరాజముపై "గ్రామోత్సవం" |

**ది. 03-03-2019 మాఘ బహుళ ద్వాదశి ఆదివారం**

| | | |
|---|---|---|
| ఉదయం 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 9 గంటలకు | : | శ్రీ స్వామివారిని " శేషవాహనముపై గ్రామోత్సవం" |

## ది. 04-03-2019 మాఘ బహుళ త్రయోదశి తత్కాల చతుర్దశి సోమవారము "మహాశివరాత్రి"

| | | |
|---|---|---|
| ఉదయం 2 గంటలకు | : | శ్రీ స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, పూజలు, శ్రీ అమ్మవార్లకు సహస్రనామార్చనలు జరుపబడును. |
| ఉదయం 4 గంటల నుండి | : | శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనము |
| ఉదయం 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 7 గంటలకు | : | "జగజ్యోతి" కార్యక్రమము |
| రాత్రి 9 గంటలకు | : | నిత్య బలిహరణ . |
| రాత్రి 1 గంటలకు | : | శ్రీ స్వామివారి "ఎదురుకోలు ఉత్సవము" |
| రాత్రి 2 గంటలకు | : | శ్రీ స్వామివారి " దివ్య లీలాకళ్యాణ మహోత్సవము " (శ్రీస్వామి వారి కళ్యాణములో పాల్గొనదలచిన దంపతులు ముందుగా దేవస్థానం వారిని సంప్రదించి రూ. 1116/- చెల్లించి పేరు నమోదు చేయించుకోవలెను) |
| తెll ఝాllగంll 5-30 నిllలకు | : | శ్రీ స్వామివారు, శ్రీ అమ్మవార్ల "నందివాహనంపై గ్రామోత్సవం" |

**ది. 05-03-2019 మాఘ బహుళ చతుర్దశి తత్కాల అమావాస్య మంగళవారం**

| | | |
|---|---|---|
| ఉదయం 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 7 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 8 గంటలకు | : | **"శ్రీ స్వామివారి రథోత్సవము "** |

**ది. 06-03-2019 మాఘ బహుళ అమావాస్య బుధవారం**

| | | |
|---|---|---|
| ఉదయం 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| ఉదయం 10 గంటలకు | : | చూర్ణోత్సవము, అవభృథోత్సవము, త్రిశూలస్నానం **" వసంతోత్సవం"** |
| ఉదయం 11 గంటలకు | : | పూర్ణాహుతి |
| ఉదయం 12 గంటలకు | : | **"శ్రీ స్వామివారి గ్రామోత్సవం"** (రాజాధిరాజము పై) |
| రాత్రి 8 గంటలకు | : | నిత్య బలిహరణ |
| రాత్రి 9 గంటలకు | : | **శ్రీ స్వామివారి గ్రామోత్సవం** (గజవాహనముపై), **పారువేట, శమీపూజ** |
| రాత్రి 12 గంటలకు | : | ధ్వజ అవరోహణ కార్యక్రమము |

**ది. 07-03-2019 ఫాల్గుణ శుద్ధ పాడ్యమి గురువారం**

| | | |
|---|---|---|
| రాత్రి 8 గంటలకు | : | ద్వాదశ ప్రదక్షణలు |
| రాత్రి 9 గంటలకు | : | **"పుష్పశయ్యాలంకృత పవళింపు సేవ"** |

**ది. 08-03-2019 ఫాల్గుణ శుద్ధ విదియ శుక్రవారం**

| | | |
|---|---|---|
| రాత్రి 8 గంటలకు | : | ద్వాదశ ప్రదక్షణలు |
| రాత్రి 9 గంటలకు | : | **"పుష్పశయ్యాలంకృత పవళింపు సేవ"** |

**ది. 09-03-2019 ఫాల్గుణ శుద్ధ తదియ శనివారం**

| | | |
|---|---|---|
| రాత్రి 8 గంటలకు | : | ద్వాదశ ప్రదక్షణలు |
| రాత్రి 9 గంటలకు | : | **"పుష్పశయ్యాలంకృత పవళింపు సేవ"** |

# సాంస్కృతిక కార్యక్రమములు

పెదకళ్ళేపల్లి గ్రామ అభ్యున్నతి సేవ సమితి ఆధ్వర్యములో నాటక అకాడమి మరియు సాంస్కృతిక శాఖ వారి సౌజన్యముతో సురభి వారి నాటక మహోత్సవములు నిర్వహించబడును.

1) ది.3.3.2019 రాత్రి 10.00 గం - మాయాబజార్

2)ది.4.3.2019 రాత్రి 10.00 గం - పాతాళ భైరవి

3) ది.5.3.2019రాత్రి 10.00 గం - శ్రీకృష్ణలీలలు

ది.1.3.2019 నుండి ది.9.3.2019 వరకు ప్రతి రోజు ఉ.7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు భజన కాలక్షేపములు.

సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కూచిపూడి, భరత నాట్యములు సంగీత కచేరీలు, డప్పు కళాకారుల వాయ్యిధ్యములు, కోలాట భజనలు, నృత్య ప్రదర్శనలు జరుగును.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర నాదస్వర బృందం, మోపిదేవి

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర బ్యాండ్ సమాజం, మోపిదేవి వారిచే

శ్రీ దుర్గానాగేశ్వర కనకతప్పిట్ల వాయిద్యాలతో శ్రీ స్వామి వారి గ్రామోత్సవం

గమనిక:

ఈ క్షేత్రం కృష్ణానది పరీవాహక ప్రాంతములో ఉన్నది. విజయవాడకు 70 కి.మీ. దూరములో,

చల్లపల్లికి 7 కి.మీ. దూరంలో, మోపిదేవికి 7 కి.మీ. దూరంలో, శ్రీకాకుళంనకు 20 కి.మీ. దూరంలో కలదు

ఈ క్షేత్రానికి 30 కి.మీ. దూరంలో హంసలదీవికి (సాగరసంగమం) కలదు.

విజ్ఞప్తి : పై కార్యక్రమములు సమయానుకూలంగా మార్పులు జరిగిన యెడల అవి దైవానుజ్ఞచే జరిగినదని భావించండి.

సూచన : శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరుడుని తిలకించి ప్రజలు, భక్తులందరూ సకల నవగ్రహాల ఈతి బాధలను తొలగించుకొని స్వామి వారి అనుగ్రహం" పొందగలరు. స్వామిని దర్శించుకోవటం వలన సంతానం లేనివారికి సంతానం కలుగుతుంది. ఋణబాధలు తీరుతాయి. దీర్ఘకాల అనారోగ్యాలు తీరి సత్ఫలితాలను పొందుతారు.

| | | |
|---|---|---|
| స్వామి వారి నిత్య అభిషేకం టికెట్టు వెల | : | 100/- |
| కుంకుమార్చన టికెట్టు వెల | : | 25/- |

స్వామి వారి శాంతి కళ్యాణం టికెట్టు వెల : 1116/-

(ప్రతి మాసము ఆరుద్ర నక్షత్రము రోజు మాత్రమే)

అనువంశిక ధర్మకర్తలు

(చల్లపల్లి రాజా వారి వంశీయులు)

ఎమ్.శారదాకుమారి

సహాయ కమీషనరు & కార్యనిర్వహణాధికారిణి

మరియు

అర్చక, ఆలయ సిబ్బంది



శ్రీమంతురాజా యార్లగడ్డ శివరామప్రసాద్ బహద్దర్ వారు


ద్వాదశ జ్యోతిర్లింగ
30 అడుగుల శివుని విగ్రహం